

రేపు ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం రద్దు

శ్రీకాకుళం, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించాల్సిన ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు ఎస్పీ మహేశ్వరరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా సోమవారం ప్రభుత్వ సెలవు ప్రకటించడంతో ఆ రోజు ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు చెప్పారు. అర్జీదారులు ఈ విషయాన్ని గుర్తించాలని అన్నారు.

ఇంటర్‌లో 23

- ఇదీ సెకండియర్ ఫలితాల్లో జిల్లా స్థానం
- ఫస్టియర్‌లో 18వ స్థానం

శ్రీకాకుళం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడియట్‌లో జిల్లాకు ఆశించిన ఫలితాలు రాలేదు. శనివారం విడుదలైన ఫలితాల్లో సెకండియర్‌కు సంబంధించి రాష్ట్రంలో జిల్లాకు 23వ స్థానం, ఫస్టియర్‌కు సంబంధించి 18వ స్థానం లభించింది. ద్వితీయ సంవత్సర పరీక్షలకు 16,926 మంది హాజరుకాగా 12,532 మంది ఉత్తీర్ణులయ్యారు. 74శాతం ఉత్తీర్ణత నమోదైంది. ప్రథమ సంవత్సర పరీక్షలకు 18,574 మంది విద్యార్థులు కాగా, 11,733 మంది ఉత్తీర్ణులయ్యారు. 63 శాతం ఉత్తీర్ణత లభించింది.



ఇంటర్ ఎంపీసీలో
సాధు హేమాంజలి
(990 మార్కులు)

కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో..

ఇంటర్ మొదటి సంవత్సరంలో గార, జి.సిగడాం కేజీబీవీల్లో శతశాతం ఉత్తీర్ణత నమోదైంది. ద్వితీయ సంవత్సరంలో గార, జి.సిగడాం, కొత్తూరు, మందస, నందిగాం, సారవకోట, సంతబొమ్మాళి, సోంపేట కేజీబీవీ విద్యార్థినులు శతశాతం ఉత్తీర్ణత సాధించారు. ఫస్టియర్ పరీక్షలను 817 మంది విద్యార్థినులు రాయగా 670 మంది(82.01 శాతం) ఉత్తీర్ణలయ్యారు. గత విద్యా సంవత్సరంతో పోల్చితే 15 శాతం మెరుగైన ఫలితాలు వచ్చాయి. ద్వితీయ పరీక్షలకు 652 మంది విద్యార్థులు హాజరవ్వగా.. 592మంది ఉత్తీర్ణులయ్యారు. గత సంవత్సరంతో పోల్చితే 12 శాతం ఉత్తీర్ణత పెరిగింది. కేజీబీవీల్లో శతశాతం ఫలితాలు రావడంతో ఆయా కళాశాలల సిబ్బందికి సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ శశిభూషణ్ అభినందనలు తెలిపారు. (మరిన్ని వివరాలు 8లో..)

రెండేళ్లలో ఆఫ్‌షోర్ పూర్తి

- 70 రోజుల్లో ఏడు లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిపని జరగాలి
- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

పలాస, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): 'ఆఫ్‌షోర్ రిజర్వాయర్‌ను రెండేళ్లలో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటాం. వచ్చే ఏడాదికి ఒక ఎంఎల్‌డీ నీరు రైతులకు అందిస్తాం. రానున్న 70 రోజుల్లో ఏడు లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి పని జరగాలి.' అని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశించారు. శనివారం సాయంత్రం రేగులపాడు వద్ద ఆఫ్‌షోర్ రిజర్వాయర్ ప్రధాన గట్టుపై రైతులు, నిర్వాసితులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. వంశధార ఎస్ఈ పీవీ.తిరుపతిరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. కాంట్రాక్టర్లు పనులు వేగవంతం చేసే విధంగా ప్రజలు సహకారం అందించాలని కోరారు. పనులకు ఇబ్బందులు కలిగించకుండా ఉంటే అనుకున్న టార్గెట్‌కు చేరుకోగలమని భరోసా ఇచ్చారు. నిర్వాసితులకు సమస్యలు ఉన్నట్టు గుర్తించామని, మొత్తం 14 ఎకరాల భూమికి పరిహారం విషయం, ఆర్ అండ్ఆర్ కాలనీలో అసంపూర్తిగా ఉన్న పనులపై ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులపై 15 రోజుల్లో పరిష్కారం చూపాలని ఆదేశించారు. 2008లో రిజర్వాయర్ పనులకు శంకుస్థాపన చేసిన తరువాత వచ్చిన టీడీపీయేతర ప్రభుత్వాలు వాటిని పట్టించుకోలేదన్నారు. సీనియర్ ఎమ్మెల్యేగా ఉన్న గౌతు శ్యామసుందరశివాజి ఎంతో పట్టుదలతో ప్రభుత్వంపై పోరాడి రూ.500 కోట్లు మంజూరు చేయించారని, తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం దీన్ని నిర్వీర్యం చేసిందని దుయ్యబట్టారు. దీనిపై కనీసం ఒక్కసారి కూడా మాట్లాడే సందర్భాలు లేవని గుర్తు చేశారు. తాము కేవలం 8 నెలల్లో మొదటి విడతగా రూ.30కోట్లు, రెండో విడతగా (మిగతా 8వ పేజీలో..)



అధికారులతో మాట్లాడుతున్న మంత్రి అచ్చెన్నాయుడు, చిత్రంలో ఎమ్మెల్యే శిరీష, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ఇదోరకం దందా!

జిల్లాలో కొన్ని ప్రైవేట్ ట్రావెల్స్ నిబంధనలు పాటించడం లేదు. చాలా ట్రావెల్స్ స్టేజ్ క్యారీయర్ అనుమతులు తీసుకొని టిక్కెట్ సర్వీసులు చేస్తున్నాయి. ఇంకొన్ని ట్రావెల్స్ ప్యాసింజర్ల పేరిట సరుకులను రవాణా చేస్తున్నాయి. బస్సుల టాప్ మీద పరిమితికి మించి లగేజీ వేస్తున్నాయి. పన్ను చెల్లించకుండా చాలా సర్వీసులు తిరుగుతున్నాయి. ఒకే నెంబరు మీద రెండు బస్సులు నడుస్తున్నాయి. ఎటువంటి బిల్లులు లేకుండా బంగారం, జీడిపప్పు, ప్లంబింగ్, ప్లైవుడ్, స్టీల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్స్, రంగులు తదితర వస్తువులకు ఎగుమతి, దిగుమతి చేస్తున్నాయి. టిక్కెట్ రేట్లు కూడా ఆర్టీసీ కంటే అధికంగా ఉంటున్నాయి. సాధారణ సర్వీసులకూ ఎక్స్‌ప్రెస్ చార్జీలు వసూలు చేస్తున్నారు. ప్రైవేట్ ట్రావెల్స్ దందాపై అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి.





- ప్రయాణికుల మాటున సరుకుల రవాణా
- కొన్నిసార్లు గంజాయి, బంగారం కూడా..!
- స్టేజ్ క్యారియర్ పేరుతో టికెట్ సర్వీసులు
- ప్రభుత్వానికి భారీగా పన్నుల ఎగవేత

నరసన్నపేట, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి)

శ్రీకాకుళం, నరసన్నపేట, టెక్కలి, పలాస, పాతపట్నం, కొత్తూరు నుంచి వందలాది ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు ప్రతి రోజూ రాకపోకలు సాగిస్తుంటాయి. ఇవి విజయవాడ, హైదరాబాద్, బెంగళూరు వరకు వెళ్తుంటాయి. అదే విధంగా ఇచ్చాపురం, కవిటి, మందస, పలాస, పాతపట్నం, హడ్డుబంగి తదితర ప్రాంతాల నుంచి విశాఖపట్నంకు నిత్యం పదుల సంఖ్యలో ట్రావెల్స్ స్టేజ్ క్యారీయర్‌తో రాకపోకలు సాగిస్తుంటాయి. భువనేశ్వర్ వరకు మరో ఏడు ట్రావెల్స్ వెళ్తుంటాయి. వీటిలో కొన్ని ట్రావెల్స్ నిబంధనలు ఉల్లంఘిస్తున్నాయి. నిబంధనల మేరకు ట్రావెల్స్‌లో ప్యాసింజర్‌కు చెందిన లగేజీ మాత్ర మే అనుమతించాలి. అలా కాకుండా టాప్ మీద పరిమితికి మించి లగేజీ వేస్తున్నారు. ఏసీ బస్సుల్లో ఇంజిన్‌కు సమీపంలో ఎటువంటి లగేజీ ఉంచరాదు. కానీ, ఎక్కువ ట్రావెల్స్‌లో కింద భాగంలో లగేజీ బాక్సులు ఉంటున్నాయి. ప్యాసింజర్లు ఏ స్టేజీ నుంచి ఎక్కడ వరకు ప్రయా ణం చేస్తారో ముందుగానే సంబంధిత పత్రాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలి. ఫోన్‌నెంబరు తప్పనిసరిగా తీసుకోవాలి. కాని కొన్ని ట్రావెల్స్ అసలైన ప్యాసింజర్ల సమాచారంతో కాకుండా తమ దగ్గర ఉన్న ప్రయాణికుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి టిక్కెట్ సర్వీసు నడుపుకొంటున్నారు. మరికొందరు ట్రావెల్స్ యజమానులు ప్యాసింజర్లను మాత్రమే రవాణా చేస్తున్నట్లు అధికారుల నుంచి అనుమతి తీసుకుని సరుకులను కూడా తీసుకెళ్తున్నారు. బస్సులో ఉన్న సీట్ల మేరకే వారు పన్ను చెల్లిస్తున్నారు. కార్గోకు ఎటువంటి పన్ను చెల్లించడం లేదు. ముఖ్యంగా ఇచ్చాపురం, కవిటి, మందస, పాతపట్నం నుంచి విశాఖపట్నం నడిచే కొన్ని ప్రైవేటు బస్సులు స్టేజ్ క్యారీయర్ అనుమతులు తీసుకొని పలాస, సోంపేట, టెక్కలి, నరసన్నపేట, శ్రీకాకుళం, రణస్థలం మీదుగా విశాఖపట్నం వరకు టిక్కెట్ సర్వీసు చేస్తున్నాయి. ఇలా రోజూ 30 పైగా సర్వీసులు నడుస్తున్నాయి. వీటిలో కొన్ని సర్వీసులను పన్ను చెల్లించకుండా (మిగతా 8వ పేజీలో..)



- ఈ ఏడాది ఫిబ్రవరిలో నరసన్నపేట మండలం మడపాం వద్ద టాస్క్‌ఫోర్సు సిబ్బంది ప్రయాణికుల వాహనాలను తనిఖీ చేశారు. ఈ సోదాల్లో ఒడిశాకు చెందిన ఇద్దరు వ్యక్తులు ఓ ప్రైవేట్ ట్రావెల్స్‌లో గంజాయి తరలిస్తుండగా పట్టుబడ్డారు.
- 2022 మార్చి 31న నరసన్నపేట, శ్రీకాకుళం నగరాలకు చెందిన కొంతమంది వ్యాపారులు అందజేసిన రూ.4.75 కోట్లు, కొంత బంగారం తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల మండలం వీరవల్లి టోల్‌ప్లాజా వద్ద పోలీసులకు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో పట్టుబడింది. అదే రోజు విజయవాడ నుంచి నరసన్నపేట వస్తున్న మరోక ట్రావెల్స్‌లో అక్రమంగా తరలిస్తున్న బంగారు ఆభరణాలను పశ్చిమగోదావరి జిల్లా పోలీసులు పట్టుకున్నారు.
- నాలుగేళ్ల కిందట నరసన్నపేటలోని పైడితల్లమ్మ ఆలయం వద్ద ఒక ప్రైవేటు ట్రావెల్స్ బస్సుకు రూ.కోటికిపైగా అందించే సమయంలో.. కోటబొమ్మాళి మండలానికి చెందిన ఒక ముఠా ఆ నగదును కాజేసింది. దీనిపై అప్పట్లో నరసన్నపేట పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది.

పవర్ ప్లాంట్ చిమ్నీ కూల్చివేత

సంతబొమ్మాళి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): కాకరాపల్లి తంపరలో ఈస్టుకోస్టు థర్మల్ పవర్ ప్లాంట్ యాజమాన్యం నిర్మించిన 173 అడుగుల ఎత్తయిన చిమ్నీ (పొగగొట్టం)ని శనివారం బాంబులతో కూల్చివేశారు. 2009లో వీటి నిర్మాణం ప్రారంభించారు. 2011 వరకు సుమారు 173 మీటర్ల ఎత్తు వరకు చిమ్నీని నిర్మించారు. అయితే అదే ఏడాది ఫిబ్రవరి 28న ఉద్యమ కారులపై పోలీసు కాల్పులు జరగడంతో ముగ్గురు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పవర్ ప్లాంట్ నిర్మాణాలకు బ్రేక్ పడింది. 14 సంవత్సరాల తర్వాత లీజుకు తీసు కున్న కంపెనీ శనివారం చిమ్నీ కూల్చివేసింది. ఈ వీడియోలను స్థానికులు సోషల్ మీడియాలో పోస్టు చేశారు.



చిమ్నీని కూల్చివేస్తున్న దృశ్యం

నడుపుదామా.. మూసేద్దామా?

- మహిళా మార్టుపై అభిప్రాయం కోరిన డీఆర్‌డీఏ పీడీ
- షాక్‌కు గురైన వీవోఏలు

నరసన్నపేట, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): నరసన్నపేట పట్టణంలోని మహిళా మార్టును నడుపుదామా.. లేదా మూసేద్దామా అని డీఆర్‌డీఏ పీడీ కిరణ్‌కుమార్ అడగడంతో వీవోఏలు (గ్రామసంఘాల ఆర్గనైజర్లు) ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. శనివారం పట్టణంలోని వెలుగు కార్యాలయంలో నరసన్నపేట క్లస్టర్ పరిధిలోని వీవోఏలతో ఆయన సమావేశం నిర్వహించారు. గతంలో ఏర్పాటు చేసిన మహిళా మార్టును సక్రమంగా నిర్వహించగలమా ..లేదా మూసేద్దామా అని పీడీ ప్రశ్నించడంతో వీవోఏలు అయోమయానికి గురయ్యారు. గత నెల 21న 'ఆంధ్రజ్యోతి'లో వచ్చిన మాహిళా మార్టులో అనకొండలు అనే కథనంపై ఆయన స్పందించి విచారణ చేయాల్సింది పోయి.. మూసేద్దామా అని అనడంపై మహిళ సంఘాల సభ్యుల్లో పలు అనుమానాలు రేకెత్తుతున్నాయి. 47 గ్రామ సమాఖ్య సంఘాలకు చెందిన 22,500 సభ్యులు ఒక్కొక్కరు రూ.110 చొప్పున రూ.28 లక్షలు సేకరించి మార్టును ఏర్పాటు చేశారు. మొదట్లో సరుకుల అమ్మకాలు బాగా జరగడంతో రూ.3లక్షలు డిపాజిట్ చేశారు. అంతా బాగున్న సమయంలో కొందరు అనకొండలు ప్రవేశించి మార్టులో ఉన్న సరుకులను పక్కదారి పట్టించారు. ఈ వ్యవహారంపై డ్వాక్రా మహిళలకు తాము ఎలా సమాధానం చెప్పాలో తెలియడం లేదని పీడీ వద్ద వీవోఏలు వాపోయినట్లు సమాచారం. అయితే మార్టులో జరిగిన వ్యవహారంపై సమగ్రంగా దర్యాప్తు నిర్వహించిన తరువాత, తమ అభిప్రాయం చెబుతామని పీడీ వద్ద వీవోఏలు కరఖండిగా చెప్పారు. డీఆర్‌డీఏ అధికారుల నిర్లక్ష్యంపై డ్వాక్రా సంఘాల మహిళలు భగ్గుమంటున్నారు. తాము కట్టిన వాటా ధనాన్ని వచ్చిన లాభంతో కలిపి తిరిగి చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో మహిళా మార్టులో నిధుల గోల్‌మల్.. చోడవరం సీసీ నిధుల పక్కదారిపై డీఆర్‌డీఏ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో అర్థంకావడం లేదు. ఇటీవల జరిగిన జడ్పీ సమావేశంలో చోడవరం సీసీ వ్యవహారంపై ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ఫిర్యాదు చేశారు. అయినా డీఆర్‌డీఏ అధికారుల్లో చలనం లేకపోవడం గమనార్హం.



వీవోఏల సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ కిరణ్‌కుమార్



హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రవికుమార్‌కు వేదపండితుల ఆశీర్వచనం

కూర్మనాథుని సన్నిధిలో హైకోర్టు న్యాయమూర్తి

గార, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): శ్రీకూర్మంలోని కూర్మనాథుని శనివారం సాయంత్రం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చీమలపాటి రవికుమార్ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. వారికి ఆలయ అధికారులు, అర్చకులు సాధారంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి ప్రసాదం, చిత్రపటాన్ని ఆలయ ప్రధాన అర్చకులు సీతారామ నరసింహాచార్యులు వారికి అందచేశారు.

ఎస్సీలకు రూ.18.74 కోట్ల రుణాలు

- కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

శ్రీకాకుళం కలెక్టరేట్, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): ఎస్సీ యాక్షన్ ప్లాన్ 2025-26 కింద జిల్లాలోని షెడ్యూల్ కులాల నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాల కల్పనకు సబ్సిడీపై రూ.18.74కోట్ల రుణాలను మంజూరు చేయనున్నట్లు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. ట్రాన్స్‌పోర్ట్ రంగంలో 137 మందికి, పారిశ్రామిక, సేవా, వ్యాపార రంగాల్లో 309 మందికి, వ్యవసాయ రంగంలో 4 మందికి రుణాలు అందిస్తామన్నారు. దరఖాస్తుదారుల వయస్సు 21 నుంచి 50ఏళ్ల మధ్య ఉండి, జిల్లాకు చెందినవారై ఉండాలని స్పష్టం చేశారు. 'కుల, ఆదాయ, నివాస ధృవీకరణ పత్రాలు, ఆధార్ కార్డు తప్పనిసరి. ట్రాన్స్‌పోర్టు రంగానికి సంబంధించి డ్రైవింగ్ లైసెన్సు, బ్యాడ్జ్ ఉండాలి. ఒక్క రేషన్‌కార్డుపై ఒక్కరికి మాత్రమే లబ్ధి. గతంలో రుణాలు తీసుకుని చెల్లించనివారు అనర్హులు. ఏప్రిల్ 14 నుంచి మే 10 వరకు తమ సచివాలయాల్లో గానీ, ఇంటర్నెట్ సెంటర్లలో గానీ దరఖాస్తు చేసుకోవాలి.' అని తెలిపారు.

నిందితులకు శిక్ష పడేలా చూడాలి

- ఎస్పీ మహేశ్వరరెడ్డి

9లో

వరకట్న వేధింపులకు వివాహిత ఆత్మహత్య

- మృతురాలు మబగాంకు చెందిన మహిళ

10లో

వైభవం.. ఆదిత్యుని చక్రతీర్థ స్నానం

8లో



ఆదిత్యునికి పుష్పయాగం నిర్వహించిన దృశ్యం

ఇంటర్‌లో ప్రభుత్వ కళాశాలల సత్తా

ఇంటర్మీడియట్ ఫలితాల్లో జిల్లాలో ప్రభుత్వ కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు సత్తా చాటారు. ఎంపీసీ, బైపీసీతో పాటు సీఈసీ, హెచ్ఈసీలోనూ మంచి మార్కులు సాధించారు. కొన్ని పాఠశాలలు శతశాతం ఉత్తీర్ణత సాధించడం గమనార్హం.

గార కేజీబీవీలో శతశాతం ఉత్తీర్ణత..


బి.షాలిని

గార, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): శాలిహుండంలోని కేజీబీవీ కాలేజీలో ఇంటర్ మొదటి, రెండో సంవత్సరాలలో విద్యార్థినులు శతశాతం ఫలితాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.లలిత కుమారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 37 మంది ఇంటర్ మొదటి సంవత్సరం (బైపీసీ) పరీక్షలు రాయగా అందరూ ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. వీరిలో ఎస్.మౌనిక అత్యధికంగా 431 మార్కులు సాధించినట్లు తెలిపారు. రెండో సంవత్సరంలో (బై.పి.సి)లో కూడా 35 మందికి అందరూ ఉత్తీర్ణ సాధించారని తెలిపారు. వీరిలో బిన్నాడ షాలిని అత్యధికంగా 953 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ విద్యార్థినులను ప్రిన్సిపాల్ లలితకుమారి, అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

కంచిలిలో...


స్వాతి మహారణ


అంజలి బెహరా

కంచిలి, ఏప్రిల్ 12: ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్ ఫలితాలలో కంచిలి ప్రభుత్వ జూనియర్ కళాశాల, మోడల్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచారు. వీరిలో మొదటి సంవత్సరం ఎంపీసీలో కర్తలి మేనక 457, కర్తలి అనూష 454 మార్కులు, బైపీసీలో కర్రి సంతోషి 432, దత్తి లోలమ్మ 427, సీఈసీలో తలగాని మనీషా 438 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో పిట్ట పుష్ప 964 మార్కులు, లమ్మత పూజ 954, బైపీసీలో అల్లు స్పందన 971, తలగాన పూజ 965 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ శివప్రసాద్ తెలిపారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం ఎంపీసీలో స్వాతి మహారణ 936, బద్రి నందిని 927, బైపీసీలో పూజా ప్రధాన్ 922 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం ఎంపీసీలో అంజలి బెహరా 456, నిర్మలా బెహరా 453 మార్కులు, సీఈసీలో సుమన్ ప్రధాన్ 454 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ వి. జగదీష్‌కుమార్ తెలిపారు.

సోంపేటలో..


వరలక్ష్మి


ఖగేశ్వరి

సోంపేట, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): సోంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో కె.ప్రవీణ్ కుమార్ 452 మార్కులు సాధించారు. బారువ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 14 మంది మొదటి సంవత్సరం విద్యార్థులకు 400 మార్కులు దాటాయి. రెండో సంవత్సరంలో పలిశెట్టి వరలక్ష్మి 940 మార్కులు సాధించింది. సోంపేట కేజీబీవీకి చెందిన దున్న ధనలక్ష్మి ద్వితీయ సంవత్సరం బైపీసీలో 969 మార్కులు సాధించింది.

సత్తాచాటిన పేపర్ బాయ్..


ఇరోతు గణేష్

సోంపేట, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ప్రతిరోజూ ఉదయం ఓ పేపర్ వేసుకుంటూ అనంత రం కళాశాలలో విద్యనభ్యసిస్తూ మంచి మార్కులు సాధించి ఈ ప్రాంతంలో ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తున్నాడు కంచిలి పట్టణానికి చెందిన ఇరోతు గణేష్. గత ఐదేళ్లుగా ఓ పత్రికను ఉదయాన్నే చందాదారులకు అందించి అనంతరం కళాశాలకు వెళ్లేవాడు. చదువుపై ఉన్న మమకారంతో పేదరికాన్ని ఎదిరించి నేటి విద్యార్థులకు ఆదర్శంగా నిలిచాడు. కంచిలి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో 550మార్కులతో రాణించాడు. అనంతరం సోంపేటలోని శ్రీకుమార్ ప్రయివేటు కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో 463 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో నాలుగో స్థానంలో నిలిచాడు. ఇంటర్ రెండో సంవత్సరం ఫలితాల్లో 981 మార్కులతో కళాశాల టాపర్‌గా నిలిచాడు. పేదరికం చదువుకు అడ్డంకి కాదని నిరూపించాడు.

కోటబొమ్మాళిలో...


కోమలత


తులసి

కోటబొమ్మాళి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. స్థానిక కస్తూరిబాగాంధీ కళాశాలకు చెందిన ద్వితీయ సంవత్సరం బైపీసీ విద్యార్థి జె.కోమలత 942 మార్కులు, గడ్డవలస దీపిక మొదటి సంవత్సరం బైపిసీలో 425 మార్కులు సాధించారు. వీరికి కళాశాల ప్రిన్సిపాల్ కింతలి లక్ష్మీ ప్రశాంతి, ఉపాధ్యాయులు అభినందించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థి (ఎంపీసీ) జోగి నరేష్ 458 మార్కులు సాధించాడు. పైల వనిత మొదటి సంవత్సరం బైపీసీలో 428, మోడి తులసి ద్వితీయ సంవత్సరం బైపీసీలో 961, ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో వాసవి బాలమ్మ 925, హెచ్ఈసీలో నూక గ్రీష్మ 861, సీఈసీలో, వాసవి లిఖిత 845 మార్కులు సాధించారు.

వజ్రపుకొత్తూరులో..


అంజు

వజ్రపుకొత్తూరు, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): పూండి గోవిందపురం ప్రభుత్వం జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం బైపీసీలో కోనారి అంజు 950 మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ రమేష్ పట్నాయక్ తెలిపారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో గుంటు జాస్మిన్ 443, చాందిని 404, బైపీసీలో వంక తులసి 424, కిక్కిర కీర్తన 411, బార్గవి 404 మార్కులు సాధించారని చెప్పారు. ప్రథమ సంవత్సరం సీఈసీలో వి.అర్పణ 430, హెచ్ఈసీలో కె.పూజ 413 మార్కులు సాధించారని అన్నారు.


విద్యార్థినులతో అధ్యాపకులు

బ్రాహ్మణతర్లాలో..

పలాస రూరల్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): పలాస మండలం బ్రాహ్మణతర్లా హైస్కూల్ ప్లస్‌లో జూనియర్ ఇంటర్ ఎంపీసీలో బి.పల్లవి 445 మార్కులు సాధించింది, ఎన్.మౌనిక 431, పి.ప్రశాంతి 429, రమ్య 412 మార్కులు సాధించారు. సీనియర్ ఇంటర్‌లో ఎన్.మనీష 952 సాధించింది. వీరికి హెచ్ఎం ఎస్వీ రమణా రావు, సిబ్బంది ఈశ్వరరావు, మధుబాబు, రమేష్ అభినందించారు.

పోలాకిలో..

పోలాకి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ఈదులవలస ఆదర్శ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని మక్కా షర్మిల 955 మార్కులు, బైపీసీలో బొజ్జ భార్గవి 977 మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ పైడి ప్రవీణ తెలిపారు. ఎంఈసీలో ఇప్పిలి చాతుర్య 800మార్కులు, ప్రథమ సంవత్సరం ఎంపీసీలో కొర్లాపు నిహారిక 456, బైపీసీలో సీరపు సమీర 456, ఎంఈసీలో బచ్చు గుణవతి 421మార్కులు సాధించారు. ప్రియాగ్రహారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం బైపీసీలో కే.హేమలత 424మార్కులు సాధించింది.

ఎల్ఎన్‌పేటలో...


మిఠాయిలు తినిపిస్తున్న తల్లిదండ్రులు


అనూషను అభినందిస్తున్న కేజీబీవీ ప్రిన్సిపాల్

ఎల్.ఎన్.పేట, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): లక్ష్మీనర్సుపేట గ్రామంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విద్యార్థిని ఎన్.తేజావతి 959 మార్కులు సాధించింది. కె.యోగీశ్వరి 922 మార్కులు సాధించినట్టు ప్రిన్సిపాల్ శ్యామ్ సుందర్ తెలిపారు. లక్ష్మీనర్సుపేట గ్రామంలో గల కేజీబీవీ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని పి.అనూష 956 మార్కులు సాధించింది. కె.రమ్య 953 మార్కులు సాధించారు.

మందస కేజీబీవీలో..


హారికకు స్వీట్లు తినిపిస్తున్న ఎస్‌వో


రోనా


ఎం.త్రివేణి

హరిపురం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): మందస కేజీబీవీ కళాశాలలో శతశాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎస్‌వో ఆర్.వాసంతి తెలిపారు. 23 మంది విద్యార్థినులు పరీక్షలు రాయగా.. అందరూ ఉత్తీర్ణత సాధించారు. ఎంఎల్‌టీ (మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్) ఒకేషనల్ కోర్సులో ఎస్.హారిక 963 మార్కులు, ప్రథమ సంవత్సరం ఎంఎల్‌టీ గ్రూపులో ఎం.త్రివేణి 452 మార్కులు సాధించారు. మందస జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సరం బైపీసీ విద్యార్థిని బర్లాకుమారి రోనా 978 మార్కులు సాధించింది. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జూనియర్ కళాశాలలో పి.మీనాక్షి బైపీసీలో 975 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ ఎల్.లక్ష్మి తెలియజేశారు.

టెక్కలిలో..


స్ఫూర్తి

టెక్కలి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎంపీసీ విద్యార్థిని జుత్తు నవ్య 450 మార్కులు, బైపీసీలో కరణం తేజస్విని 420 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో దాలింబో నాయికో 956 మార్కులు, బైపీసీలో పడాల హేమమాలిని 947 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ వట్టికూళ్ల కిరణ్మయి తెలిపారు. ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో గల ప్లస్2 జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం ఎంపీసీలో ఎస్.శ్రీజ 460 మార్కులు, బైపీసీలో కె.తేజేశ్వరి 375 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీలో వి.స్ఫూర్తి 960, బైపీసీ విభాగంలో రిషిత 928 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ శోభారాణి తెలిపారు.

హిరమండలంలో...


జి.రేఖ


కె.సంధ్య

హిరమండలం, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): హిరమండలం కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో ద్వితీయ సంవత్సరం బైపీసీ విద్యార్థిని గంట రేఖ 946 మార్కులు సాధించినట్టు ప్రత్యేకాధికారిణి ఎస్.కృష్ణవేణి చెప్పారు. ప్రథమ సంవత్సరం బైపీసీలో కె.సంధ్య 399 మార్కులు సాధించింది.

నందిగాంలో..


బుడ్డ మేఘన

నందిగాం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): స్థానిక అంబేడ్కర్ గురుకుల విద్యార్థినులు, మదనాపురం కేజీబీవీ విద్యార్థినులు ద్వితీయ సంవత్సరంలో శతశాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ కె.జ్యోతి తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో సీహెచ్.శ్రీజ 955 మార్కులు, ప్రథమ సంవత్సరం ఎంపీసీలో బి.శోభారాణి 440 మార్కులు సాధించారని ఆమె తెలిపారు. గురుకులంలో సీఈసీ గ్రూపులో శతశాతం ఉత్తీర్ణత సాధించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన బుడ్డ మేఘన బైపీసీ గ్రూపులో 954 మార్కులు సాధించిందని ప్రిన్సిపాల్ క్రిష్ణమోహన్ తెలిపారు.

కొత్తూరులో...


కరక అక్షయ


పి.మానస

కొత్తూరు, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): కొత్తూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం బైపీసీ విద్యార్థిని కరక అక్షయ 963 మార్కులు సాధించింది. బరాటం మేఘన 920, కొమనాపల్లి సరిత ఎంపీసీలో 940 మార్కులు సాధించింది. కస్తూరుబాగాంధీ పాఠశాల ఎంపీసీ విద్యార్థిని పి.మానస 920 మార్కులు సాధించింది.

జి.సిగడాంలో...

జి.సిగడాం, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): స్థానిక ఆదర్శ పాఠశాల ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థిని (ఎంపీసీ)జె.గాయిత్రి 449 మార్కులు, బైపీసీలో జి.సంజన 427 మార్కులు సాధించారు. సీఈసీలో పి.అమృత464 సాధించింది. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో ఎల్.రాజు, కె.కీర్తికలు 954 మార్కులు, బైపీసీలో ఎన్.హారిక 939, సీహెచ్ హారిక 915 మార్కులు సాధించారు. స్థానిక కేజీబీవీ విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించారు. ఔరా ప్రథమ సంవత్సరం ఎంపీసీలో టంకాల మౌనిక 458 మార్కులు, లెంక లలిత 457, లావేటి ద్రాక్షాయని 455, చీమల సాయిశ్రీ 455 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో ఈసర్ల వాగ్దేవిశ్రీ 964 మార్కులు, యడ్ల నిహారిక 957, అలపన భూమిక 948 మార్కులు సాధించారు.

ఎచ్చెర్లలో..


వినయ్‌కుమార్


బి.హరిత


నక్క జాహ్నవి

ఎచ్చెర్ల, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): దుప్పలవలసలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల/కళాశాల విద్యార్థి జోగిపాటి వినయ్‌కుమార్ ద్వితీయ ఎంపీసీలో 969 మార్కులు సాధించాడు. ఎచ్చెర్లలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల/కళాశాలకు చెందిన బి.హరిత 958 మార్కులు సాధించింది. కుప్పిలిలోని మోడల్ స్కూల్/కళాశాలలో నక్క జాహ్నవి బైపీసీ ద్వితీయ సంవత్సరంలో 960 మార్కులు సాధించింది.

ఆమదాలవలసలో..

ఆమదాలవలస, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ఆమదాలవలస ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం ఎంపీసీలో జి.మౌనిక, 436, బైపీసీలో కె.నక్షత్ర 422 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరంలో ఎం పీసీలో డి.బాలాజీ 966, పూర్ణ 976 మార్కులు సాధించినట్లు కళాశాల వర్గాలు తెలిపాయి.

పేదింట విద్యా కుసుమం..


పూజిత

ఎచ్చెర్ల, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): పొన్నాడలోని కేజీబీవీలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని కొమ్మనాపల్లి పూజిత ఎంపీసీ గ్రూపులో 975కు మార్కులు సాధించి సత్తా చాటింది. ఆమె తల్లిదండ్రులు రాజు, లక్ష్మిలు బతుకు తెరువు కోసం తిరుపతి వలస వెళ్లారు. ఆ విద్యార్థిని బంధువుల సంరక్షణలో ఉంటూ కేజీబీవీలో చదువుతోంది. భవిష్యత్‌లో కంప్యూటర్ ఇంజనీర్‌గా స్థిరపడాలన్నదే లక్ష్యమని పూజిత తెలిపింది. ఆ విద్యార్థినిని కేజీబీవీ ప్రిన్సిపాల్ ఎం.సూర్యకళ అభినందించారు.

సారవకోట కేజీబీవీలో శతశాతం..


ఎస్.త్రిష

జలుమూరు, (సారవకోట) ఏప్రిల్ 12: (ఆంధ్రజ్యోతి) స్థానిక కస్తూరిబా గాంధీ విద్యాలయంలో ద్వితీయ ఎంపీసీ విద్యార్థిని ఎస్.త్రిష 966 మార్కులు సాధించినట్లు ప్రత్యేకాధికారి అరుణనాయుడు తెలిపారు. మొత్తం 19 మంది పరీక్షలు రాయగా.. అందరూ ఉత్తీర్ణత సాధించినట్లు ఆమె తెలిపారు. మొదటి సంవత్సరం ఎంపీసీలో ఎస్.ఉషాదేవి 458 మార్కులు సాధించింది. సారవకోట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ బైపీసీలో మౌనిక 960 మార్కులు సాధించగా, అఖిల 944 సాధించినట్లు ప్రిన్సిపాల్ రామారావు తెలిపారు.

జలుమూరులో...


వి.సంధ్యారాణి


సవర గౌతమి

జలుమూరు, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): కరవంజ మోడల్ స్కూలులో ద్వితీయ ఎంపీసీ విద్యార్థిని వి.సంధ్యారాణి 973 మార్కులు, మోహన విద్యశ్రీ 959 సాధించింది. బైపీసీలో ఎల్.త్రిష 959 మార్కులు సాధిం చింది. జలుమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విద్యార్థి సవర గౌతమి 968 మార్కులు సాధించింది.

సరుబుజ్జిలిలో...

సరుబుజ్జిలి, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): సరుబుజ్జిలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్.ఝాన్సీ 951 బి.దివాకర్‌రావు 950 మార్కులు సాధించారు. ఎంపీసీలో పి.నీరజ 907 మార్కులు సాధించారు.


ఏపీ మోడల్ స్కూల్ మొదటి సంవత్సరం విద్యార్థినులు


ఏపీ మోడల్ స్కూల్ ద్వితీయ సంవత్సరం విద్యార్థినులు

రణస్థలంలో...

రణస్థలం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): కొండములగాం ఏపీ మోడల్ స్కూల్ ఎంపీసీ మొదటి సంవత్సరంలో సుఫి యా శహిన్ 463, సీహెచ్ చరిష్మ 458, మార్కులు సాధించారు. బైపీసీలో మోహిని 428, వి.భాను 426, ఎం.శృతి 421 మార్కులు సాధించారు. ద్వితీయ ఎంపీసీలో కె.స్వాతి 967, ఎస్.దివ్య 967, పి. శ్రీవర్ష 946 మార్కులు సాధించారు. బైపీసీలో ఎల్.పల్లవి 967, అనూష 966, జి.వైశాలి 946 మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ శ్రీధర్ తెలిపారు.

ప్రభుత్వ మహిళా కళాశాలలో...


ఎస్.జగదీశ్వరి

అరసవల్లి, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ప్రభుత్వ మహిళా కళాశాలలో ఇంటర్ ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని ఎస్.జగదీశ్వరి 454 మార్కులు సాధించింది.

పాతపట్నంలో...

పాతపట్నం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): స్థానిక డా.బీఆర్ అంబేడ్కర్ గురుకుల ఆశ్రమ కళాశాల ప్రథమ ఎంపీసీ విద్యార్థి రేగు స్వాతి 450 మార్కులు, బైపీసీలో బోర జాహ్నవి 402 మార్కులు సాధించింది. ఆమె తెలిపారు. ద్వితీయ ఎంపీసీలో మంతెన జ్యోత్స్న 968, పెయ్యిల శ్రావణి 979 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం బైపీసీలో ధూళి జ్యోత్స్న 915మార్కులు సాధించారు.

ఇదోరకం దందా!

(ఏడో పేజీ తరువాయి)

రోడ్డు మీద తిప్పుతున్నారు. ఒకే సర్వీసుకు పన్ను చెల్లించి.. ఒకే నెంబరు మీద రెండు బస్సులు కూడా తిప్పుతూ పన్నులకు ఎగనామం పెడుతున్నారు.

అక్రమ వ్యాపారం సాగుతుంది ఇలా..

- ఒడిశా నుంచి గంజాయిని అందంగా ప్యాకింగ్ చేసి పాతపట్నం, పలాస, భువనేశ్వర్ నుంచి నడిచే ట్రావెల్స్ ద్వారా కొందరు అక్రమంగా రవాణా చేస్తు న్నారన్న విమర్శలు ఉన్నాయి.
- పలాస నుంచి వచ్చే ట్రావెల్స్ ద్వారా తెల్లబంగారంగా పిలబడే జీడిపప్పును డబ్బాల్లో ప్యాకింగ్ చేసి విశాఖపట్నం, రాజమండ్రి, ఏలూరు, విజయవాడ వంటి ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నారు.
- నరసన్నపేటకు చెందిన కొందరు వ్యాపారులు బంగారాన్ని అట్టబాక్సులు, సంచుల్లో ప్యాకింగ్ చేసి ట్రావెల్స్‌లో విజయవాడకు పంపిస్తున్నట్లు తెలుస్తోంది. మరికొందరు వ్యాపారులు నగదును కూడా ప్యాకింగ్ చేసి విజయవాడలో ఉన్న వ్యాపారులకు పంపిస్తున్నట్లు సమాచారం. ఇటీవల ట్రావెల్స్ బస్సులపై నిఘా పెరగడంతో వ్యాపారులు రూట్ మార్చారు. నరసన్నపేట పట్టణం మీదుగా వచ్చే ట్రావెల్స్‌ను కాకుండా జాతీయ రహదారిపై వెళ్లే బస్సుల ద్వారా సాగిస్తున్నారు.
- విజయవాడ నుంచి ప్రతిరోజూ శ్రీకాకుళం, నరసన్నపేట, పలాస, పాత పట్నంకు 30 వరకు ప్రైవేటు ట్రావెల్స్ నడుస్తున్నాయి. వీటిలో మోటారు ఇంజిన్ల విడిభాగాలు, ఆటోమొబైల్స్ విడిభాగాలు, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ సామగ్రితో పాటు ఇంటీరియల్, ప్లైవుడ్ మెటీరియల్, రంగులను భారీ స్థాయిలో దిగుమతి అవుతున్నాయి. ఒక్కొక్క ట్రావెల్ బస్సు టాప్ మీద సుమారు 10టన్నుల వరకు వివిధ వస్తువులను ఎక్కించి జిల్లాకు చేర్చుతున్నారు. సీట్లు, బస్సు కింద భాగాల్లో కూడా మరికొన్ని వస్తువులను ఉంచి జిల్లాకు తీసుకొస్తున్నారు.
- రోజుకు సుమారు రూ.50 లక్షల విలువ చేసే ఆటోమొబైల్స్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ వస్తువులు దిగుమతి అవుతున్నాయి.
- శ్రీకాకుళం ఆర్టీసీ డిపో వెనుక భాగంలోని ట్రావెల్స్ కార్యాలయాల వద్ద ప్రతిరోజూ ఉదయం 5 గంటల నుంచి 8 గంటల వరకు లగేజీ దించేందుకు బస్సులు క్యూ కడతాయి. నరసన్నపేట ఆంజనేయస్వామి విగ్రహం వద్ద, కాశీబుగ్గలో పాతబస్టాండ్ వద్ద ట్రావెల్స్ నుంచి లగేజీలను భారీగా దించుతారు.
- కొందరు బంగారం వ్యాపారులు వినియోగదారుల నుంచి కొనుగోలు చేసిన పాతబంగారాన్ని యాసిడ్‌లో కరిగించి మేలిమి బంగారం అనిపించే విధంగా అచ్చు లు పోస్తారు. వాటిని కోయంబత్తూరు, ముంబాయిలోని ఆభరణాలు తయారు చేసే కేంద్రాలకు తరలిస్తారు. ఈ బంగారాన్ని ఎగుమతి చేసేందుకు భువనేశ్వర్, పలాస, నరసన్నపేట, శ్రీకాకుళం నుంచి బయల్దేరే ప్రైవేటు ట్రావెల్స్‌ను ఉప యోగిస్తున్నారు.
- మరికొందరు వ్యాపారులు నగదును బాక్సులో ప్యాకింగ్ చేసి వాటి పైభాగంలో ఎవరికీ అనుమానం రాకుండా చిరుతిండ్లు పెడుతున్నారు. ఈ బాక్సు లను సొంత కార్లలో కాకుండా అద్దె కార్లలో తరలిస్తున్నారు. అటు నుంచి ఇదే మాదిరిగా బంగారం ఆభరణాలను అవతల పార్టీ వీరికి అందజేస్తుంది. ఇదంతా సినిమాల్లో చూపించేవిధంగా హవాలా మార్గంలో జరుగుతుంది. ఈ అక్రమ దందాపై రవాణా శాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఎక్కడా ట్రావెల్స్‌ను తనిఖీలు చేసిన దాఖలాలు లేవు. ఈ వ్యవహారంపై మాట్లాడేందుకు ఒక అధికారి నిరాకరించారు.

వైభవంగా ఆదిత్యుని చక్రతీర్థ స్నానం

అరసవల్లి, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): ఆదిత్యుని కల్యాణోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ ఆధ్వర్యంలో ఆలయ అనివెట్టి మండపంలో స్వామివారి ఉత్సవమూర్తులకు అర్చన చేశారు. అనంతరం స్వామివారి ఉత్సవమూర్తులను పల్లకీపై ఊరేగింపుగా ఇంద్రపుష్కరిణికి తీసుకుని వెళ్లి చక్రతీర్థస్నానం చేశారు. అనంతరం స్వామివారి పుష్పయాగ మహోత్సవం కన్నులపండువగా సాగింది. చివరకు స్వామివారికి ఏకాంతసేవ జరిగింది. శ్రీకాకుళానికి చెందిన గాయకులు బీఏ నారాయణ, మండపాక శారద బృందం కీర్తనలు ఆలపించారు. ఆలయ ఈవో వై.భద్రాజీ, సూపరింటెండెంట్ ఎస్.కనకరాజు, అర్చకులు ఇప్పిలి ఫణీంద్ర శర్మ, రంజిత్‌శర్మ, సాందీపశర్మ, నేతింటి హరిబాబు, వికాస్ శర్మ, దర్భముళ్ల శ్రీనివాసశర్మ, నగేష్‌శర్మ, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.




హాజరైన రైతులు, నిర్వాసితులు..

రెండేళ్లలో 'ఆఫ్‌షోర్' పూర్తి

(ఏడో పేజీ తరువాయి)

రూ.80 కోట్లు నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. జిల్లాలో వంశధార రిజర్వాయరు పనులు జూన్ నాటికి పూర్తి చేసేందుకు సంకల్పించామన్నారు. తమది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని అంతా గుర్తించాలని అన్నారు.

ఐదేళ్లూ పట్టించుకోలేదు..

వైసీపీ ప్రభుత్వంలో ఐదేళ్లపాటు మంత్రిగా పని చేసిన ఈ ప్రాంతానికి చెందిన వ్యక్తి ఆఫ్‌షోర్ కోసం పట్టించుకున్న పాపాన లేదని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. ఆయన నిర్లక్ష్యం కారణంగా వ్యయం పెరిగిందని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిధులు విడుదల చేయడంతో పాటు పాత కాంట్రాక్టర్ల బకాయిలు కూడా చెల్లించామని గుర్తు చేశారు. పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు మాట్లాడుతూ.. ఆఫ్‌షోర్ రిజర్వాయర్ ప్రజల కల అని, దీన్ని సకాలంలో నెరవేర్చుతామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కలెక్టర్ స్వప్నిల్‌దినకర్ పుండ్కర్, జేసీ ఫర్మాన్‌అహ్మద్‌ఖాన్, నార్త్‌కోస్ట్ సీఈ రామ్‌గోపాల్, పలాస, టెక్కలి ఆర్డీవోలు జి.వెంకటేష్, కృష్ణమూర్తి, ఈఈ శేఖర్‌బాబు, తహసీల్దార్లు కళ్యాణచక్రవర్తి, బి.పాపారావు, టీడీపీ నాయకులు లొడగల కామేశ్వరరావు యాదవ్, ఎం.నరేంద్ర, శాసనపురి మురళీకృష్ణ, సప్ప నవీన్, జోగ మల్లి పాల్గొన్నారు.

నిందితులకు శిక్ష పడేలా చూడాలి

● ఎస్పీ మహేశ్వరరెడ్డి



మాట్లాడుతున్న ఎస్పీ మహేశ్వరరెడ్డి

శ్రీకాకుళం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో పలు నేరాల్లో పట్టుబడిన నిందితులకు.. శిక్షలు ఖరారయ్యేలా పోలీసులు పనిచేయాలని ఎస్పీ మహేశ్వర రెడ్డి సూచించారు. వివిధ కేసులను కోర్టుకు తీసుకువెళ్లే కోర్టు రైజింగ్ అధికారులుగా బాధ్యతలు వహిస్తున్న ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లతో శనివారం జిల్లా పోలీసు కార్యాల యంలో ఎస్పీ సమీక్ష నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ.. కేసుల్లో నిందితు లకు శిక్షలుపడేలా కోర్టు విధుల్లో ఉండే పోలీసుల పాత్ర కీలకం అన్నారు. సమీక్షలో కోర్టు కేసులు విచారణ, విధానం, వివిధ దశల్లో ఉన్న కేసుల అంశాలని పరిశీలించారు. విచారణలో ఉన్న కేసులకు సంబంధించి ఎదురవుతున్న సమస్యలు, సమన్స్ జారీ, వారెంట్స్ అమలు, సాక్షులను కోర్టులో హాజరు పరచడం, కేసు అభియోగ పత్రాల దాఖలు, ఇతరత్రా విధివిధానా లపై పలు ఆదేశాలు జారీచేశారు. నేరాలకు పాల్పడిన వారికి శిక్ష పడినప్పుడే బాధితులకు న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. కోర్టు ప్రాసిక్యూషన్‌కు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు ఎస్ఐలకు, సీఐలకు తెలియజేయాలని ఆదేశించారు. కేసుల వివరాలను కోర్టు క్యాలెండర్‌లో నమోదు చేయాలని చెప్పారు. కేసు ట్రయల్స్ సమయంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ల సలహాలు తీసుకోవాలన్నారు. సీఎంఎస్ కోర్టు మానటరింగ్ సిస్టం ఎస్ఐ కోటేశ్వరరావు, కోర్టు కానిస్టేబుళ్లు, ఏఎస్ఐలు, హెచ్‌సీలు పాల్గొన్నారు.

బందరువానిపేట అభివృద్ధే ధ్యేయం

గార, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): బందరువానిపేట గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడమే తన ధ్యేయమని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. పల్లెనిద్రలో భాగంగా శనివారం ఉదయం ఆయన స్థానికులతో మాట్లాడుతూ.. వారి సమస్యలు అడిగి తెలుసుకోవడంతో పాటు సముద్ర తీరాన్ని కూడా స్థానిక పెద్దలతో కలిసి పరిశీలించి మత్స్యకారులు సంక్షేమమయూ ప్రభుత్వ ధ్యేయమన్నారు. శనివారం ఉదయం యోగ, మెడిటేషన్ చేసిన తర్వాత స్థానిక హాస్టల్ విద్యార్థినులతో కలసి ఎమ్మెల్యే శంకర్ టిఫిన్ చేశారు.

సంక్షేమ బోర్డును పునరుద్ధరించండి

అరసవల్లి, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించి, పథకాలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్‌వీ నరసింహారావు డిమాండ్ చేశారు. సంఘ జిల్లా కమిటీ సమావేశం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో శనివారం జరిగింది. గత వైసీపీ ప్రభుత్వం కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు కాకుండా తీసుకువచ్చిన మెమో 1214ను రద్దు చేయాలన్నారు. మే 20న నిర్వహించనున్న సమ్మెలే మద్దతుగా భవన నిర్మాణ కార్మికులంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వ తీరుకు నిరసనగా ఈ నెల 24న కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలని కోరారు.

గాయకుడు ఆనంద్ విగ్రహ ఆవిష్కరణ

శ్రీకాకుళం కల్చరల్, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): నగరంలోని బాపూజీ కళామందిరంలో సిక్కోలు గాయకుడు గేదెల ఆనంద్ విగ్రహావిష్కరణ శనివారం నిక్కు అప్పన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. విశ్వవ్యాప్తంగా 8,500 పైగా ప్రదర్శనలు ఇచ్చిన ఆనంద్, జిల్లా ఖ్యాతిని ఖండంతరాల్లో చాటారని కొనియాడు. ఐదు సినిమాలకు సంగీత దర్శకుని, 300కి పైగా చలనచిత్రాల్లో పాటలు పాడిన గొప్ప వ్యక్తి అని ఎమ్మెల్యే గొండు శంకర్ సతీమణి స్వాతి అన్నారు. హిరమండలం మండలం, తులగాంలో ఆనంద్ 1944లో జన్మించారు.

తెల్లదోమ నివారణపై చర్యలు తీసుకోవాలి

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): ఉద్దానంలో కొబ్బరి పంటను ఆశిస్తున్న తెల్లదోమ నివారణకు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్‌ను జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూడి కిరణ్‌కుమార్ కోరారు. శనివారం ఆయన జేసీని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.

అంబేడ్కర్ విగ్రహం ఆవిష్కరణ



విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఎన్ఈఆర్

జి.సిగడాం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగ వాస్తు శిల్పి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని ఎమ్మెల్యే నడుకు దిటి ఈశ్వరరావు (ఎన్ఈఆర్) అన్నారు. శనివారం పాలఖ డ్యాం కూడలి వద్ద గ్రామానికి చెందిన కొర్నాన సీతారాం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు కుమరాపు రవికుమార్, బాలబొమ్మ వెంకటేశ్వరరావు, పలిశెట్టి సూర్యనారాయణ పాల్గొన్నారు.

కౌన్సిలర్ కుటుంబానికి పరామర్శ

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): స్థానిక మునిసిపాలిటీ పరిధి 6వ వార్డు కౌన్సిలర్ పరపటి మంజులత తండ్రి అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ఈయతోపాటు పి.సంతు, పి.కోటిరెడ్డి, ప్రేమ్‌కుమార్, ప్రకాష్‌రావు పట్నాయక్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి నేతాలమ్మ యాత్ర

జి.సిగడాం, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): వాంద్రంగిలో గల నేతాలమ్మ అమ్మవారి యాత్ర మహోత్సవాలు ఆదివారం ప్రారంభం కానున్నట్టు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. మూడు రోజులపాటు ఈ యాత్ర జరగనుందన్నారు. ప్రత్యేక పూజలు, ఘటాల ఊరేగింపు ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు.

మోడల్ పాఠశాలగా మార్చండి

కంచిలి, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): కొల్లూరు గ్రామ పంచాయతీ సిర్తలి ప్రాథమిక పాఠశాలను మోడల్ ప్రైమరీ పాఠశాలుగా మార్చాలని ఆ గ్రామస్థులు కోరారు. శనివారం ఎస్ఎంసీ చైర్‌పర్సన్ మీనా అధ్యక్షతన శనివారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ.. పాఠశాల అభివృద్ధికి గ్రామస్థులంతా సహకరించాలని కోరారు.

వృత్తి విద్యా కోర్సులతో మేలు

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): వృత్తి విద్యా కోర్సులతో భవిష్యత్‌లో ఎంతో మేలు జరుగుతుందని ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ఎస్.విశ్వనాథం అన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గత పది రోజులుగా ఇంటర్నెట్‌షిప్ ప్రోగ్రాంలో టెన్త్ విద్యార్థులు ఐటీ, ఐటీఈఎస్, మరియు ఫుడ్ ప్రాసెసింగ్‌లో శిక్షణ పొందుతున్నారు.

పౌర్ణమి పూజలు

ఎచ్చెర్ల, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): కుంచా లకురమయ్యపేటలోని దేవీ ఆశ్రమంలో పౌర్ణమి సందర్భంగా శనివారం ప్రత్యేక పూజలు జరిగాయి. పీఠాధిపతి తేజోమూర్తుల బాలభాస్కరశర్మ ఆధ్వర్యంలో విశేష పూజలు చేశారు.

సీతారాముల కల్యాణ వేడుకల్లో ఎంపీ కలిశెట్టి

రణస్థలం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): వీఎన్ పురం గ్రామంలో శనివారం సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు దపంతులు పాల్గొన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు పాల్గొన్నారు. మధ్యాహ్నం భారీ అన్నసమారాధన నిర్వహించారు.

డ్రోన్‌తో ప్రత్యేక నిఘా

శ్రీకాకుళం, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): శ్రీకాకుళం నగరంలో సువిశాలంగా ఉన్న నాగావళి నదీ తీరం.. అలాగే నగరం చుట్టూ ఉన్న ఖాళీస్థలాలు.. ఇప్పుడు నిఘా మయం అయింది. రెండో పట్టణ పోలీసులు ప్రత్యేకంగా నగరాన్ని.. డ్రోన్ల తో పరిశీలన చేస్తున్నారు. ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు.. గంజాయి బ్యాచ్.. పేకాట.. ఇటువంటి వాటిపై తనిఖీ చేస్తున్నారు. శనివారం మధ్యాహ్నం, సాయం త్రం వేళల్లో డ్రోన్లతో నిఘా అమలుచేశారు.

మార్షల్ ఆర్ట్స్‌లో ప్రతిభ

శ్రీకాకుళం స్పోర్ట్స్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): జాతీయస్థాయి పెన్ కాక్ సిలట్ మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో జిల్లాకు చెందిన దున్న సుచరిత కాంస్య పతకంతో సత్తా చాటింది. ప్రైజ్‌మనీగా రూ.6 వేలు అందుకున్నారు. ఈ నెల 11, 12 తేదీల్లో బిలాస్‌పూర్‌లో జరిగిన ఉమెన్స్ లీగ్ జాతీయస్థాయి పోటీల్లో మండల కేంద్రానికి చెందిన పరుశురామ యుద్ధ కళాక్షేత్రానికి చెందిన నలుగురు విద్యార్థులు పాల్గొనగా, సుచరిత కాంస్య పతకం సాధించింది. పెన్‌కాక్ సిలట్ మార్షల్ ఆర్ట్స్ జిల్లా అధ్యక్షుడు రేగిడి దయామయ, జిల్లా ప్రధాన కార్యదర్శి నక్క లక్ష్మణ్‌నాయుడు, మాస్టర్ లింగాల ఈశ్వరరావు, తదితరులు అభినందించారు.

ఇంటర్ ఫలితాల్లో నారాయణ, చైతన్య విద్యార్థుల సత్తా

గుజరాతీపేట, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): ఇంటర్ పరీక్ష ఫలితాల్లో జిల్లా విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. మొదటి, ద్వితీయ పరీక్ష ఫలితాల్లో బాలికలే అత్యధిక మార్కులు సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో సాధు హేమంజలి 990 మార్కులు, బైపీసీ విభాగంలో మూలంపక లక్ష్మి లఖిత, జాక భవ్య 988 మార్కులు సాధించారు. ప్రథమ ఇంటర్‌లో ఎంపీసీలో నాతల ధరహాసిని, పొట్నూరు చరణశ్రీ 466 మార్కులు సాధించారు. బైపీసీలో బి.సివేణి, కానూరి ద్రిషిత్, పొట్నూరు భాగశ్రీ 434 మార్కులు సాధించారు. వీరంతా శ్రీకాకుళంలో గల శ్రీచైతన్య కళాశాలలో చదువుకున్నారు. అదేవిధంగా ద్వితీయ సంవత్సరం బైపీసీలో పిసిని లిఖిత 986, వూనా వెన్నెల కుమారి 985, ఎం.హర్షిత 980 మార్కులు సాధించగా, ఎంపీసీలో వెలమ లీలాకుమారి 984, జి.కృష్ణ మనోహర్ 983, వీఎస్‌సీకే కిరణ్ శ్రీనివాస్, ఎ.షన్ముఖ్ మహేష్ 982 మార్కులు సాధించగారు. వీరంతా శ్రీకాకుళం నారాయణ విద్యా సంస్థల్లో చదువుతున్నారు.

హటకేశ్వరుని దర్శించుకున్న కేంద్రమంత్రి



స్వామిని దర్శించుకున్న కేంద్రమంత్రి

అరసవల్లి, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): సింగుపురంలో వెలసిన హటకేశ్వరస్వామివారిని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యే గొండు శంకర్‌తో కలిసి శనివారం దర్శించుకున్నారు. ఆలయ ధర్మకర్త ఆయనకు ఘనస్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేయించారు. ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన బలప్రదర్శన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు.

మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యం

ఆమదాలవలస, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): పురపాలక సంఘంలో మౌలిక సదుపాయాల కల్పనే ప్రభుత్వ లక్ష్యమని మునిసిపల్ మాజీ చైర్మన్ తమ్మినేని గీతాసాగర్ అన్నారు. శనివారం పురపాలక సంఘంలోని 17వ వార్డు పరిధిలోని పూజారిపేటలో 15వ ఆర్థిక సంఘ నిధులతో కొత్తకోటవారి వీధి జంక్షన్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు రూ.18.5 లక్షలతో సీసీ డ్రైన్, వెంకటేశ్వర కల్యాణ మండపం పక్కన మరో నాలుగు లక్షల రూపాయలతో సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. టీడీపీ జిల్లా కార్యాలయ కార్యదర్శి మొదలవలస రమేష్, పార్టీ పట్టణ అధ్యక్షుడు సంపతిరావు మురళి, నాయకులు పాల్గొన్నారు.

16న మండల సమావేశం

ఆమదాలవలస, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఈ నెల 16వ తేదీ బుధవారం ఎంపీపీ తమ్మినేని శారద అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్టు ఎంపీడీవో రోణంకి వెంకటరావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బుధవరం ఉదయం 10.30 గంటలకు సమావేశం ప్రారంభంకానున్నట్టు తెలిపారు. సభ్యులు, సర్పంచ్‌లు అందరూ హాజరుకావాలన్నారు.

సీఎంఆర్ఎఫ్ సాయం అందజేత

రణస్థలం, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): కమ్మసిగడాం గ్రామానికి చెందిన మన్నె రమేష్ అనారోగ్యంతో బాధపడుతున్నాడు. అత్యవసర చికిత్స కోసం సీఎం సహాయ నిధికి ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు ద్వారా దరాఖాస్తు చేసుకోగా.. రూ.5లక్షలు మంజూరైంది. ఈ పత్రాన్ని శనివారం కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అందజేశారు.

బెల్లం ఊట ధ్వంసం

సోంపేట, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): ఎక్సైజ్ సిబ్బంది ఆధ్వర్యంలో ఆంధ్ర, ఒడిశా సరిహద్దుల్లో శనివారం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా 1750 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం చేశారు. ఈ దాడుల్లో ఒడిశాకు చెందిన సబ్‌డివిజనల్ పోలీస్ అధికారి బీఎం హర్‌పాయి, ఎక్సైజ్ డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీకాంత్ రౌత్, తహసీల్దార్, సోంపేట, ఇచ్ఛాపురం ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

సకాలంలో పూర్తి చేయాలి

గార, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): సకాలంలో పూర్తి చేసి గార ఎత్తి పోతల పథకాన్ని రైతులకు అందుబాటులోకి తేవాలని ఏపీఎస్ఐ డీసీకి చెందిన డీఈఈ ఎం.కామరాజు, ఏఈ బి.అనిల్ సిబ్బందికి స్పష్టం చేశారు. శనివారం గార వచ్చినవారు అర్థంతరంగా నిలిచిపోయిన ఈ పథకాన్ని పరిశీలించారు. మే నెలాఖరు నాటికి పూర్తి చేయాలన్నారు. ఇదే సమయంలో అటుగా వచ్చిన ఎమ్మెల్యే శంకర్ ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడారు.

యువత సమాజానికి ఆదర్శంగా నిలవాలి


గ్రామస్థులతో మాట్లాడుతున్న డీఎస్పీ వెంకట అప్పారావు

వజ్రపుకొత్తూరు, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): యువత సమాజానికి ఆదర్శంగా నిలవాలని కాశీబుగ్గ డీఎస్పీ పి.వెంకట అప్పారావు అన్నారు. నువ్వలరేవులో జరుగుతున్న శ్రీరామనవమి ఉత్సవాల్లో శనివారం పాల్గొన్నారు. అనంతరం గ్రామస్థులతో మాట్లాడుతూ.. ఉత్సవాల నిర్వహణపై సర్పంచ్ మువ్వల పూర్ణను అడిగి తెలుసుకున్నారు. శాంతి భద్రతల విషయంలో పోలీసులకు సహకారం అందించాలన్నారు. జీవితంలో ఉన్నత శిఖరాలు చేరుకునేందుకు యువత ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఉత్సవాలు సజావుగా జరిగేలా గ్రామస్థులు సహకరించాలన్నారు. కార్యక్రమంలో సీఐ తిరుపతిరావు, ఎస్ఐ నిహార్ తదితరులు పాల్గొన్నారు.

కోడిగుడ్ల లారీ బోల్తా



నరసన్నపేట, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): మడపాం వద్ద జాతీయ రహదారిపై విజయవాడ నుంచి బెంగాల్ వెళ్తున్న కోడిగుడ్ల లారీ శనివారం తెల్లవారుజామున బోల్తా పడింది. మడపాం వంతెన దాటిన తరువాత టోల్‌గేట్‌కి వచ్చే సమయంలో లారీ అదుపు తప్పి హైవే పైనుంచి కింద సర్వీసు రోడ్డుపైకి పడిపోయింది. ఈ ప్రమాదంలో డ్రైవర్, క్లీనర్లు స్వల్పంగా గాయపడ్డారు. లారీని తొలగిస్తుండగా కోడిగుడ్ల కోసం స్థానికులు ఎగబడ్డారు. అయితే గుడ్లు తీసుకోకుండా ఉండేందుకు హైవే అధికారులు చర్యలు తీసుకున్నారు

వరకట్న వేధింపులకు వివాహిత ఆత్మహత్య

● మృతురాలు మబగాంకు చెందిన మహిళ


ఎంవీపీ కాలనీ, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): వరకట్న వేధింపులకు ఓ వివాహిత బలైంది. కట్నం వేధింపులపై పోలీసులకు ఫిర్యాదు చేసిన తర్వాత పలుసార్లు కౌన్సెలింగ్ నిర్వహించినా అత్తింటి వారిలో మార్పు రాకపోవడంతో ఆమె ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఇందుకు సంబంధించి ఎంవీపీ సీఐ మురళి తెలిపిన వివరాలిలా ఉన్నాయి. శ్రీకాకుళం జిల్లా పోలాకి మండలం మబగాం గ్రామం ధర్మానవీధికి చెందిన ధర్మాన భాస్కరరావు తన మూడో కుమార్తె కల్పన కుమారి(28)ని నగరంలోని మద్దిలపాలెంలో గల చైతన్యనగర్ నారాయణ రెసిడెన్సీలో ఉంటున్న సిమ్మా రాంబాబుతో 2022 ఫిబ్రవరిలో వివాహం జరిపించారు. వివాహం సమయంలో కట్నం కింద రూ.ఏడు లక్షలు ఇచ్చారు. అయితే.. తర్వాత కూడా అత్తమామలు సిమ్మా భాస్కరరావు, సిమ్మా వరలక్ష్మి కుటుంబ సభ్యులు అదనపు కట్నం కోసం వేధిస్తుండడంతో పలుసార్లు పెద్దల సమక్షంలో కౌన్సెలింగ్ చేశారు. అయినా వారిలో మార్పు రాకపోవడంతో ఈ ఏడాది ఫిబ్రవరిలో శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసుల కౌన్సెలింగ్‌లో తాము బాగా ఉంటామని మామ సిమ్మా భాస్కరరావు హామీ ఇవ్వడంతో కుమార్తెను తిరిగి విశాఖ పంపించారు. అంతా సర్దుకుంటుందని కుమార్తె జీవితం గాడిన పడుతుందని భాస్కరరావు దంపతులు ఆనందపడ్డారు. అంతలోనే మీ కుమార్తె ఉరి వేసుకుని చనిపోయిందంటూ అల్లుడు శుక్రవారం రాత్రి ఫోన్ చేసి సమాచారం అందించడంతో వారు విశాఖ చేరుకున్నారు. అత్తింటి వేధింపుల వల్లే తమ కుమార్తె చనిపోయిందంటూ భాస్కరరావు దంపతులు విలపిస్తూ ఆరోపించారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ మురళి తెలిపారు.

ప్రపంచ ముగ్గుల పోటీలో రూ.25 లక్షల బహుమతి

● విజేతకు అభినందన

పలాస, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): పలాసకు చెందిన మల్లా సునీత ప్రపంచ రంగవల్లుల పోటీల్లో ప్రథమ స్థానం పొంది రూ.25 లక్షల బహుమతి పొందారు. ఈ మేరకు శనివారం ఆమె నివాసంలో లలిత కళారంజని సభ్యులు సత్కరించారు. ఆంధ్ర-అమెరికా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ పోటీలు ఆన్‌లైన్‌లో ఇటీవల నిర్వహించగా సునీత పాల్గొన్నారు. కార్యక్రమంలో బి.కోటేశ్వరరావు, మల్లా కామేశ్వరరావు, శివజ్యోతి, రూపవతి పాల్గొన్నారు.

గాంధీ విగ్రహం పాక్షికంగా ధ్వంసం



హిరమండలం, ఏప్రిల్ 12(ఆంధ్ర జ్యోతి): సుభలయ ఆర్‌ఆర్‌కాలనీ పంచాయతీలో ప్రభుత్వ పాఠశాల ఆవరణలోని గాంధీ విగ్రహాన్ని ఆకతాయిలు పాక్షికంగా ధ్వంసం చేశారు. విగ్రహం ముక్కు, నోటి భాగాలు దెబ్బతిన్నాయి. పాఠశాల ప్రాంగణంలో రాత్రి సమయంలో ఆకతాయిలు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని గ్రామ స్థులు తెలిపారు. విలువైన సామగ్రి ధ్వంసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికుడైన జెడ్పీటీసీ బుచ్చిబాబు మాట్లాడుతూ.. ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడిన వారిపై నిఘా పెట్టాల్సిన అవసరం ఉందన్నారు.

రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు జిల్లా జట్ల పయనం


రాష్ట్ర స్థాయి పోటీలకు బయలుదేరిన క్రీడాకారులు

టెక్కలి, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): అనంతపురంలో ఈనెల 14 నుంచి 16 వరకు జరగనున్న రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు శనివారం జిల్లా జట్లు పయనమైనట్లు రగ్బీ సంఘం జిల్లా అధ్యక్షుడు డొంకాన రామకృష్ణ, కార్యదర్శి పొన్నాడ పార్వతీశం తెలిపారు. వీరికి క్రీడా దుస్తులను అందజేశామన్నారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు బాడాన నారాయణరావు, ఎం.జనార్దనరావు, కేకే రామిరెడ్డి, ఎస్.లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రచారం

పోలాకి, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయనున్నామని బీజేపీ రాష్ట్ర సభ్యురాలు శవ్వాన ఉమామహేశ్వరి అన్నారు. శనివారం పోలాకిలో 'పల్లెకుపోదాం'లో భాగంగా పార్టీ క్యాడర్‌తో కలిసి పర్యటించారు. పీహెచ్‌సీలో స్వచ్ఛభారత్‌లో భాగంగా పిచ్చి మొక్కలు తొలగించి శుభ్రం చేశారు. కార్యక్రమంలో పార్టీ నేతలు చింతాడ భారతి, కిల్లి లక్ష్మణరావు, సంపతిరావు తేజేశ్వరరావు, కరుకోల రామారావు పాల్గొన్నారు.

రాజకీయాలకు అతీతంగా పథకాలు

ఎల్.ఎన్.పేట, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను రాజకీయాలకు అతీతంగా అందజేస్తామని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. సుమంతాపురంలో శనివారం జరిగిన ఒక శుభ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గోవిందరావును టీడీపీ మండల నాయకులు కలిసి సత్కరించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎం.మనోహర్ నాయుడు, కె.చిరంజీవి తదితరులున్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరించండి

● మంత్రి అచ్చెన్నాయుడు


మంత్రికి వినతి పత్రం అందజేస్తున్న మత్స్యకారులు

కోటబొమ్మాళి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తామని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శనివారం నిమ్మాడలోని క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల నుంచి వచ్చిన సమస్యలను గుర్తించి, పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికా రులను ఆదేశించారు. విధుల్లో అలసత్వం లేకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సంతబొమ్మాళి మండలం లక్కివలస పంచాయతీ గెద్దలపాడు గ్రామానికి చెందిన మత్స్యకారులు సముద్ర తీరంలో లంగరు వేసి ఉన్న మరపడవ ధ్వంస మైందని పరిహారం అందించాలని బాధితులు వినతిపత్రం అందించారు. ప్రభుత్వం నుంచి పరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు కింజరాపు హరివర ప్రసాద్, నాలుగు మండలాల నాయకులు పాల్గొన్నారు.

ప్రజా పంపిణీపై నిఘా పెంచండి

● ఎమ్మెల్యే బగ్గు


పౌర సరఫరాల అధికారులతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

నరసన్నపేట, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): చౌకధరల దుకాణాల ద్వారా సరుకుల పంపిణీపై నిఘా పెంచాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి సూచించారు. శనివారం కత్తిరివానిపేటలోని క్యాంపు కార్యాలయంలో సివిల్ సప్లై శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సరుకులు లబ్ధిదారులకు సక్రమంగా అందుతున్నాయా లేదా అనేది పర్యవేక్షించాలన్నారు. ఎండీయూ ఆపరేటర్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని, ఈనెలలో రేషన్ బియ్యం పలువురు లబ్ధిదారులకు అందలేదని తన దృష్టికి వచ్చిందన్నారు. దీనిపై డీఎస్‌వో సూర్యప్రకాశరావు మాట్లాడుతూ.. ఏప్రిల్ నెలలో బియ్యాన్ని డీలర్ల వద్ద ఉన్న పాత నిల్వల మేరకు ఎలాట్ చేశామన్నారు. తూనికల్లో తేడా వస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని అధికారులు దృష్టి సారించాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో సీఎస్‌డీటీ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకునేందుకే 'పల్లెనిద్ర': ఎమ్మెల్యే ఎంజీఆర్


మాట్లాడుతున్న ఎమ్మెల్యే మామిడి గోవిందరావు

మెళియాపుట్టి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): సమస్యలు తెలుసుకునేందుకే పల్లెనిద్ర కార్యక్రమం చేపడు తున్నామని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. శనివారం రాత్రి సుర్జని గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజల వద్దకే వెళ్లి సమస్యలు తెలుసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారన్నారు. గ్రామంలో తాగునీటి సమస్య ఉందని స్థానికులు ఆయన దృష్టికి తీసుకువెళ్లగా ఉద్దానం ప్రాజెక్టు ద్వారా ఇంటింటికీ తాగునీరివ్వడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ బి.పాపారావు, ఎంపీడీవో ప్రసాద్ పండా, టీడీపీ నాయకులు లోతుగడ్డ తులసీ వర ప్రసాద్, సలాన మోహనరావు ఎంపీటీసీ సుజాత తదితరులు పాల్గొన్నారు.

సంప్రదాయాలను గౌరవించాలి: ఎమ్మెల్యే శిరీష


గ్రామస్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గౌతు శిరీష

వజ్రపుకొత్తూరు, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ఆచార, సంప్రదాయాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. నువ్వలరేవు గ్రామంలో జరుగుతున్న శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా బృందావతిమాత, సీతారామాలయంలో శనివారం ఆమె ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పెద్దలు నిర్ణయించిన సంప్రదాయాలకు కట్టుబడి ప్రతిఏటా గ్రామస్థులంతా ఐక్యంగా ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం గ్రామస్థులు ఆమెకు శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు సూరాడ మోహనరావు, అగ్నికుల క్షత్రియ రాష్ట్ర డైరెక్టర్ పుచ్చ ఈశ్వరరావు, నాయకులు కర్ని రమణ, సాంబమూర్తి, నువ్వలరేవు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో సూర్యతేజ విద్యార్థుల ప్రతిభ


విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్ పద్మజీ కామేశ్వరరావు

కాశీబుగ్గ, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ఇంటర్ ఫలితాల్లో పలాస-కాశీబుగ్గకు చెందిన సూర్య తేజ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ దానేటి పద్మజీ కామేశ్వరరావు తెలిపారు. శనివారం విడుదలైన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు. ఆమె మాట్లాడుతూ.. ద్వితీయ సంవత్సరం బైపీసీలో గొట్టాపు ప్రియాంక 989, ఎంపీసీలో బెవర రాగసుధ 988, హెచ్‌ఈసీలో కొనారి లక్ష్మీప్రియ 975 మార్కులు సాధించారన్నారు. మొదటి సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీలో ఇంజరపు కావ్య 463/470, బైపీసీలో గొంటి దివ్య 430/440, హెచ్‌ఈసీలో పిలక మనీసా 477/500 మార్కులు సాధించారని చెప్పారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రిన్సిపాల్ తదితరులు అభినందించారు.

ప్రతిభ కనబరిచిన శ్రీవిద్యావాహినీ విద్యార్థులు


ప్రతిభ కనబరిచిన వంశీ, విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ తిరుమలరావు


కాశీబుగ్గ, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ఇంటర్ పస్టియర్ ఫలితాల్లో కాశీబుగ్గ శ్రీవిద్యావాహిని జూనియర్ కళాశాల విద్యార్థి సకలాభక్తుల వంశీ 454/470 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్, డైరెక్టర్ పైల తిరుమలరావు తెలిపారు. ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థు లను శనివారం అభినందించారు. పలాసకు చెందిన వంశీ విద్యాంగుడైనా పట్టుదలతో చదివి ప్రతిభ కనబరచడం ఆనందంగా ఉందన్నారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో పల్లి ప్రవల్లిక 987, మద్దిల రేష్మ 984 మార్కులు సాధించారన్నారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో బందాపు పూజిత 457/470, బైపీసీలో శిష్టు రాకేష్ 426/440, పొందర చార్మిపాత్రో 422/440 మార్కులు సాధిం చినట్లు తెలిపారు. విద్యార్థులను ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఆయుదం గిరిబాబు, ఏవో పైల మన్మథరావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ కళాశాల విద్యార్థులు..

హిరమండలం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): స్థానిక శ్రీరామ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచినట్లు కరస్పాండెంట్ గోపిరావు తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో దోమ చాందిని 959, బెవర సంతోష్ 946, బైపీసీలో అల్లాడ లిఖిత కుమారి 936 మార్కులు సాధించినట్లు తెలిపారు. ప్రథమ సంవత్సరంలో పి.రమ్య ఎంపీసీలో 409, లావేటి సంధ్య బైపీసీలో 406 సాధించారని పేర్కొంటూ వారిని అభినందించారు.


విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

ఈదురు గాలులతో కూడిన వర్షం


కొత్తూరులో ఊగుతున్న చెట్లు

కొత్తూరు/నందిగాం, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): కొత్తూరు, నందిగాం మండలాల్లో శనివారం సాయంత్రం ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. గడచిన మూడు రోజులుగా ఎండల తీవ్రతతో ఇక్కట్లకు గురైన ప్రజలు ఈ వర్షంతో కొంత ఊరట చెందారు. ఒక్కసారి మేఘా వృతమై ఈదురు గాలులు వీచి వర్షం కురిసింది. కొత్తూరు మండలంలో వడగళ్ల వాన కురిసి నట్లు స్థానికులు తెలిపారు. ఉరుములు, మెరుపులతో ప్రజలు బయటకు వచ్చేందుకు సాహసించలేకపోయారు. చాలా గ్రామాల్లో ఉపాధి పనుల కోసం చెరువుల వద్దకు వెళ్లిన ప్రజలు గాలులు, మెరుపులతో ఎక్కడ పిడుగులు పడి ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందోనని ఆందోళనకు గురై ఇళ్లకు పరుగులు తీశారు.


నందిగాంలో కురుస్తున్న వర్షం

న్యూస్ బాక్స్

సత్యవరం పాఠశాలలో పాము కలకలం



నరసన్నపేట, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): సత్యవరం ప్రాథమిక పాఠశాలలో శనివారం నాగపాము కలకలం సృష్టించింది. పాఠశాలలో పక్క నుంచి పెద్దనాగు పాము వరండాలోకి వచ్చిన సమయంలో ఉపాధ్యాయులు గుర్తించారు. లోపలకి రాకుండా అడ్డుకున్నారు. కొద్దిసమయం అక్కడే ఉంది. నెమ్మదిగా దానిని పొదల్లోకి పంపివేశారు.

అంబేడ్కర్ జయంతిని నిర్వహించాలి

టెక్కలి, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): డాక్టర్ అంబేడ్కర్ 134వ జయంతోత్సవాలను జిల్లా వ్యాప్తంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ జిల్లా అధ్యక్షుడు బోకర నారాయణ రావు కలెక్టర్, ఎస్పీలను కోరారు. దేశ వ్యాప్తంగా ఏప్రిల్ 14న అన్ని ప్రభుత్వ ప్రైవేట్ రంగ సంస్థలు అంబేడ్కర్ జయంతిని నిర్వహించాలని కేంద్రం ఆదేశించినందున జిల్లాలోనూ నిర్వహించాలన్నారు.

క్షతగాత్రుడికి రూ.80 వేల సాయం

సంతబొమ్మాళి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన రణస్థలం మండలం రామచంద్రాపురానికి చెందిన నిరుపేద యువకుడు ఎస్వీ రమణకు మర్రిపాడు గ్రామస్థులు రూ.80,600 ఆర్థిక సాయం శనివారం అందించారు. రోడ్డు ప్రమాదంలో తలకు బలమైన గాయమై ఇబ్బందులు పడుతు న్నాడు. గ్రామస్థులు విరాళం సేకరించిన ఈ మొత్తాన్ని పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు అట్టాడ రాం ప్రసాద్ బాధితుడి అత్తమామలకు అందజేశారు.

క్షేత్రస్థాయి పనులు గుర్తించండి

టెక్కలి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పథకానికి సంబంధించి గ్రామాల్లో పనులను గుర్తించి శ్రీకారం చుట్టాలని డ్వామా పీడీ బి.సుధాకర్ అన్నారు. శనివారం నర్సింగపల్లిలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టనున్న పనులను వివరించారు. దుర్గిగెడ్డ, మాలపేట గెడ్డ పరిధిలో చేపట్టాల్సిన పనులపై సూచనలు చేశారు. మొఖలింగాపురం, నర్సింగపల్లి పంచాయతీల్లో చేపట్టాల్సిన పనులపై ఆయా విభాగాల అధికారులు చర్చించారు. కార్యక్ర మంలో ఎంపీడీవో లక్ష్మీబాయి, అటవీశాఖ రేంజ్ అధికారి జగదీష్, ఇరిగేషన్ డీఈఈ సుధాకర్, ఏపీవో ప్రసాద్, డీఎల్పీవో గోపీ బాల, బగాది శేషగిరి, పోలాకి షణ్ముఖరావు, పలువురు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలను తరలించవద్దు

మెళియాపుట్టి, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): మర్రిపాడు-సి పాఠశాలను వచ్చే ఏడాది పక్క గ్రామానికి తరలిస్తున్నట్లు అధికారులు ప్రకటించడంపై విద్యార్థులు ఆందోళన చేపట్టారు. 3,4,5 తరగతులు తరలించడం దారుణమన్నారు. దీనివల్ల తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటామని వాపోయారు. ఐదు తరగతుల వరకు గ్రామంలోనే నిర్వహించాలని నినాదాలు చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గ్రామంలోనే పాఠశాల ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పలువురు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.